# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com



బుధవారం 08 మే 2024 02 పేజీలు


# నిబంధనలకు తూట్లు

- విద్యార్థులకు గాలం వేస్తున్న ప్రైవేట్ కళాశాలలు
- అప్పుడే మొదలు పెట్టిన ప్రైవేట్ ప్రచారం - విద్యార్థులకు ఫ్రీ బస్సు పాస్, పరీక్ష ఫీజు - విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆశ చూపిస్తూ వల వేస్తున్న ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు - సీట్లు భర్తీ చేయడమే లక్ష్యం
- నిబంధనలకు భేఖాతరు చేస్తున్న ప్రైవేట్ కళాశాలలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,మే 7 సూర్య మేజర్ న్యూస్ :**

పదవ తరగతి ఫలితాలు వచ్చి పది రోజులు గడవక ముందే జిల్లాలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు పదవ తరగతి పాస్ అయినా విద్యార్థుల ఇంటి చుట్టూ తిరుగుతూ మా కళాశాలలో చేర్పించండి అంటూ అప్పుడే ప్రైవేట్ ప్రచారం మొదలుపెట్టాయి. సీట్లు భర్తీ చేసుకోవడమే లక్ష్యంగా పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను చేర్చుకునేందుకు ప్రైవేట్ కళాశాలలు రంగంలోకి దిగాయి. వార్షిక పరీక్ష ఫలితాలు వచ్చిన తెల్లారి నుండే వేట మొదలు పెట్టి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆకట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. కూలీ నాలి చేసైనా తమ పిల్లలని మంచి కళాశాలలో చదివించాలని ఆలోచనలో ఉన్న తల్లిదండ్రులను అందిన కాడికి దోచుకునేందుకు ప్రైవేట్ కళాశాలలు సిద్ధమయ్యాయి. కళాశాలలో సరైన వసతులు లేకున్నా, అందించేది అరకొర విద్యే అయినప్పటికీ విద్యార్థులకు ఉచిత బస్సు పాస్, వార్షిక ఫీజు మేమే భరిస్తామని చెప్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు వల వేసి వారి కళాశాలలో అడ్మిషన్స్ ఇస్తున్నారు.బాన్సువాడలో మాత్రం విద్య వ్యవస్థ మరి దారుణంగా ఉంది. ఏ ఒక్క కళాశాలలో కూడా సరైన వసతులు, సరైన సిబ్బంది లేకున్నా, వెనుకబడిన తరగతుల విద్యార్థులను, తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులను ఎన్నుకొని వారికి లేని పోనీ ఆశలు లేపుతూ, వారికి ఆసక్తి లేని కోర్స్ లలో అడ్మిషన్ ఇచ్చి, కళాశాలకు ఏలాంటి ఫీజు కట్టనవసరం లేదని, కేవలం స్కాలర్షిప్ వచ్చినప్పుడు మాత్రమే బ్యాంకు నుండి డబ్బులు తీసి ఇవ్వాలని చెప్పి వారి ఒరిజినల్ సర్టిఫికేట్స్ తీస్కొని తరువాత వారిని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు గతంలో కూడా వ్యక్తం అయ్యాయి. అలాగే తరగతులు కూడ కేవలం ఒక్క గ్రూప్ కు ఒక్క సిబ్బందితో చెప్పిస్తూ, విద్యార్థులకు ఎం అర్థంకాక ఫెయిల్ కావడానికి దారి తీస్తున్నాయి. అరకొర సిబ్బందిని పెట్టుకొని ప్రైవేట్ యాజమాన్యాలు సొమ్ము చేసుకుంటున్నాయి.ఇదంతా కూడా విద్యాధికారులు పట్టించుకోక పోవడం గమనార్హం. ప్రైవేట్ యాజమాన్యాలు గతంలో కూడా విద్యార్థుల దగ్గరికి వెళ్లి వారి హాల్ టికెట్ నెంబర్ తీసుకొని ఇంటర్మీడియట్ బోర్డు నుండి అడ్మిషన్ ప్రక్రియ మొదలు పెట్టగానే ప్రైవేట్ కళాశాల యాజమాన్యం, విద్యార్థుల ప్రమేయం లేకుండనే ఇష్టానుసారంగా అడ్మిషన్ ఆన్లైన్ లో కొట్టేయడంతో విద్యార్థులకు ఇష్టం లేకున్నా అదే కళాశాలలో, అదే గ్రూప్ చేసి ఫెయిల్ అయినా పరిస్థితి కూడా ఏర్పడింది.ఇప్పటికైనా ప్రైవేట్ కళాశాలల నుండి వస్తే వాళ్ళు చెప్పింది వినాలని, కానీ ఇష్టం ఉన్న కళాశాలలో, ఆసక్తి ఉన్న కోర్స్ లనే తీసుకోవాలని,హాల్ టికెట్ నెంబర్ మాత్రం ఇవ్వద్దని విద్యార్థులకు,తల్లిదండ్రులకు పలు విద్యార్థి సంఘాలు సూచిస్తున్నారు.




# కామారెడ్డి జిల్లా ఉండాలా వద్దా..? ఆలోచించుకోండి...!

**.... బారాస అధినేత కెసిఆర్.**

**.... కెసిఆర్ రోడ్ షోతో భారీగా జన సంద్రంగా మారిన కామారెడ్డి .... బైపాస్ రోడ్డు నుండి నిజాంసాగర్ రోడ్డు వరకు కాన్వాయ్ తో పర్యటన**

**కామారెడ్డి బ్యూరో, 07 మే, సూర్య మేజర్ న్యూస్:**

గత నెల నుండి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల కోలహాలంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల్లో బారాస పార్టీ గెలుపే లక్ష్యంగా బస్సు యాత్ర చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో పర్యటనతో రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రచారంలో ముందుండి జైరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థికి వాడవాడల గ్రామ గ్రామాన ప్రచారాలు నిర్వహించి ఎట్టకేలకు ఈరోజు మంగళవారం రోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర రోడ్డు కార్నర్ షో నిర్వహించారు ఆయన వెంట భారీ కాన్వాయ్ తో కార్యకర్తలు ప్రజలు పోలీసులు బ్రహ్మరథం పట్టారు జిల్లాలోని ఎక్స్ రోడ్ నుండి ఆయన వెంట జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు నాయకులు కార్యకర్తలు భారీ





కాన్వాయ్ తో జిల్లా కేంద్రానికి చేరుకున్నారు కామారెడ్డి పట్టణం భారీ ప్లెక్సీలు కట్ అవుట్లతో గులాబీమయం మారింది దీంతో కేసీఆర్ను చూడడానికి ఆయా గ్రామాల నుండి నాయకులు పెద్ద ఎత్తున ప్రజలను తరలించారు కేసీఆర్ చూడడానికి గ్రామాల నుండి అనేకమంది మహిళలు కూడా కామారెడ్డి పట్టణానికి చేరుకున్నారు ఈ సందర్భంగా కేసీఆర్ కు బోనాలతో డప్పు చప్పులతో భారీగా స్వాగతం తెలిపారు. కెసిఆర్ రోడ్ షో సిరిసిల్ల రోడ్డు నుండి జెపిఎన్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు .అనంతరం అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి నిజాంసాగర్ చౌరస్తాకు చేరుకుని అక్కడ కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి కామారెడ్డి జిల్లా ఉద్దేశించి ఆయన మాట్లాడారు .ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే నల్లమడుగు సురేందర్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు షిండే, జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముజీబుద్దిన్, పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు మండల అధ్యక్షులు జెడ్పిటిసిలు అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యోగ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి

**ఎల్లారెడ్డి 07 మే సూర్య మేజర్ న్యూస్**

భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో నడుస్తున్న యోగ శిక్షణ కేంద్రాన్ని మంగళా వారం ఉదయం 5బీ 50 నిమిషాలకు స్థానిక వైశ్య భవన్ లోనీ యోగా కేంద్రాన్ని సందర్శించారు యోగ గురూజీ నాగ రాజు గౌడ్ ఆధ్వర్యం యోగ సభ్యులు స్వాగతం పలికారు అనంతరం యోగ కేంద్రంలో నీ యోగ సభ్యులను పరిచయం చేసుకున్నారు అనంతరం యోగ కేంద్రంలో యోగ సభ్యులతో పాటు యోగ ఆసనాలు వేశారు అనంతరం భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా కామారెడ్డి జిల్లా కేంద్రంలో యోగ శిక్షణ కేంద్రాన్ని నడిపిస్తున్నట్లుగా ఆయన తెలిపారు యోగా శిక్షణ వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతారని ప్రతి ఒక్కరు ఆడ మగ అందరూ ఉదయం యోగ కేంద్రానికి వచ్చి యోగ ఆసనాలను నేర్చుకోవాలని ఆయన కోరారు ఈ యొక్క యోగ కేంద్రం కాకుండా ప్రతి గ్రామంలో కూడా ఒక యోగ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎల్లారెడ్డి యోగ కేంద్ర గురూజీ నాగరాజ్ గౌడ్ కు పలు సూచనలు తెలియజేశారు అందుకు తన వంతు సహకారాలు అందిస్తానని తెలియజేశారు అనంతరం భారత్ స్వాభిమాన్ జిల్లా అధ్యక్షులు రామ్ రెడ్డి నీ యోగ గురిజీ నాగరాజు గౌడ్ యోగ సభ్యులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు స్వాభిమానం ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు రామ్ రెడ్డి తో పాటు ,మోడీగాం మహేష్ మరియు యోగ సభ్యులు , సభ్యురాళ్లు పాల్గొన్నారు.





## పూడికతీత పనులను
# పరిశీలించిన డీఆర్డీఓ

**రామారెడ్డి , మే 7 , సూర్య మేజర్ న్యూస్ :**

పూడికతీత పనులను పరిశీలించిన డీఆర్డీఓ చందర్ నాయక్.


2 లో




సూర్య www.suryaa.com
బుధవారం 08 మే 2024

## పూడికతీత పనులను పరిశీలించిన ఆర్‌డిఓ

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారెడ్డి మండలం పోసానిపేట్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న చెరువులో పూడికతీత పనులను పరిశీలించడం జరిగిందన్నారు. వేసవి తాపంతో ఎండలు బగబగ మండుతున్న నేపథ్యంలో నేపథ్యంలో తగు జాగ్రత్తలు సూచనలు చేయడం జరిగింద న్నారు. కూలీలకు సరిపడా తాగే నీళ్ల అందు బాటులో ఉంచాలన్నా రు. పంచాయితీ సెక్రటరీలు , ఫీల్డ్ అసిస్టెంట్ లకు ప్రత్యేకంగ చెప్పామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బంది కి , ఫీల్డ్ అసిస్టెంట్లకి రివ్యూ మీటింగ్ లో చెప్పడం జరిగిందని చెప్పారు. కూలీలకు పని కల్పించి అందరికీ మూడు వందల రూపాయలు వచ్చే విధంగా పని చేయించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సవిత, ఏపీఓ ధర్మారెడ్డి, పోస్టల్ ఎస్ పీఎం వేణుగోపాల్, టీఏ జగదీష్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బందికి మానసిక ఆరోగ్యం పై అవగాహన

**రామారెడ్డి , మే 7 , సూర్య మేజర్ న్యూస్ :**

ఆరోగ్య సిబ్బందికి మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించారని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. రామారెడ్డి మండలం కేంద్రంలో మంగళవారం మానసిక ఆరోగ్య సిబ్బంది చే రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆశా కార్యకర్తలకు ఆరోగ్య కార్యకర్తలకు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి మానసిక ఆరోగ్యం పై మానసిక వైద్య నిపుణులు డా.రమణ తో అవగాహన కార్యక్రమం నిర్వహించ డం జరిగిందని చెప్పారు. ఈ సందర్భం గా డా. రమణ మాట్లాడు తూ, సమాజం లో మానసిక అనారోగ్య కారణం చేత చాలా మంది అవగాహన లేమితో ఇబ్బందు లు పడుతున్నారని, అలాంటి వారికి ప్రత్యేక చికిత్స ద్వారా, కౌన్సిలింగ్ ద్వారా నయం చేయవచ్చునని అన్నారు. అందరికీ తెలిపే బాధ్యత క్షేత్ర స్థాయిలో ఉంటున్న ఆరోగ్య సిబ్బంది తెలియజెప్పాలని అందుకు గాను ఆశా కార్యక ర్తలు తరుచుగా ఆయా ప్రాంతాల్లో కుటుంబాలని గమనిస్తూ మానసిక అనారోగ్య లక్షణాలు కలిగిన వ్యక్తులను గుర్తించే విధంగా ఉండాలని తెలిపారు. వారికి, వారి కుటుంబాలకు ప్రాథమికంగా వివరించి వారిని ఆరోగ్య కేంద్రానికి గానీ మానసిక వైద్య నిపుణుల వద్దకు కు గానీ తీసుకురావాలని తెలిపారు. సమాజంలో మానసిక ఆరోగ్యం సరిగా లేక, ఎవరికీ చెప్పుకోలేక మధనపడుతూ ఆత్మ హత్యలకు ప్రేరేపిత ఆలోచనల ద్వారా ఉన్మక్తు లు అవుతున్నారని అన్నారు.తరుచుగా ఆత్మహ త్యలు జరుగుతున్నాయని వివరించారు. ఆరోగ్య సిబ్బంది వారి ప్రాంతాల్లో కుటుంబీకులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిపించే ప్రయత్నం చేయాలన్నారు. అదేవిధంగా ఇంతకు ముందు లాగా మానసిక వ్యాధిగ్రస్తులకు చికిత్స నిమిత్తం దూరప్రాంతాలకు వెళ్ళాల్సి వచ్చేదని ఇప్పుడు జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిల్లా ఆసుపత్రి కామారెడ్డిలో ప్రత్యేక చికిత్స, ఉచిత మందులు అందించబడుతున్నాయని అన్నారు. అలాగే అవసరం మేరకు కౌన్సెలింగ్ సైతం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు చెప్పాలని సూచించారు. ఎవరైనా మొహమాటంతో గానీ, తల్లిదండ్రులు పిల్లల మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపేలా ,మరే ఇతర మానసిక ఆరోగ్యానికి సంబంధించి ఉచిత టోల్ ఫ్రీ ( 14416 ) ని సంప్రదించడం ద్వారా సేవలు వినియోగించు కోవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డా. వంగ రాహుల్ కుమార్, పీహెచ్ సీ డాక్టర్ సురేష్ బాబు హెల్త్ ఎడ్యుకేటర్ భీం, సూపర్ వైజర్ జానకి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ,ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు పై అవగాహన

**సదాశివనగర్ ఏప్రిల్ 7 సూర్య మేజర్ న్యూస్**

భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ఓటు వేయాలి ఇన్స్ ఫైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.ఎస్.ఆర్.డి) స్వచ్ఛంద సంస్థ కామారెడ్డి ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించారు. సదాశివనగర్ మండలం, తిర్మన్ పల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఐ.ఎస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు ప్రతి ఒక్కరూ తన ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలి . ప్రజాస్వామ్య బలోపేతానికి కృషి చేయాలి ఓటు హక్కు ఎంతో పవిత్రమైనది దానికి ఎంతో సార్థకత ఉంటుంది , ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు వజ్రాయుధం వంటిది ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతీ పౌరుడికి ఓటు హక్కు ఎంతో కీలకం ఓటు హక్కు పౌరుడి అస్తిత్వానికి ప్రతీక, భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి




ఓటువేయాలి గ్రామంలో 100 శాతం ఓటు హక్కు వినియోగించుకునేల ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చైతన్యశీలురైన ఓటర్లే ప్రజాస్వామ్యానికి మూలస్తంబాలు యువత విద్యార్థులు,ప్రజలు ఓటరు మహాశయులు ఓటింగ్ రోజు వంద శాతం ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు భావిభారత నిర్మాణంలో ఓటర్లదే నిర్ణయాత్మక పాత్ర ఓటర్లు చైతన్యవంతులు అయి ప్రజాస్వామ్య పరిరక్షణలో మనం అందరం పాలుపంచుకోవాలని తెలిపారు. ఐ.ఎస్.ఆర్.డి సిబ్బంది శివాజీ రావు, ఉపాధి క్షేత్ర సహాయకులు బాల్ రెడ్డి ఉపాధిహామి కూలీలు పాల్గొన్నారు.

## కాషాపూర్‌లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**బిక్కనూర్ మే 07 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని కాచాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు విపరీతంగా కొడుతున్నందున ప్రయాణికుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని అంబేద్కర్ సంఘం సభ్యులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తొగరి బైండ్ల దశరథం, తొగరి మురళి, హన్మని శ్రీనివాస్, కొండమడుగు భూమయ్య, బందారి సాయికృష్ణ, కొండమడుగు రాజశేఖర్, కొండమడుగు రాజేందర్,బిర్కూరి స్వామి, బురెంగారి ప్రవీణ్, శేర్ల శివసాయి,బందారి చిన్న రాములు, ఫిరంగి శ్రీకాంత్ ,బందారి హరీష్, బురెంగారి కిరణ్ ,బందారి రోహిత్,భూమిని స్వామి, మోతె సంతోష్ రెడ్డి, గెల్లు రాకేశ్ , వంగరి రాజేశ్, కొండమడుగు రాజు,రాపర్తి చంద్రాగౌడ్ ,అంబేద్కర్ సంఘ సభ్యులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశాం

**బిక్కనూర్ మే 07 సూర్య మేజర్ న్యూస్:**

ఆర్యవైశ్యుల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక ఆర్యవైశ్య సంఘ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించిన ఆర్యవైశ్య సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఆర్యవైశ్య సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, సభ్యులు కొడిపాక ఆంజనేయులు, అతిమామూల రమేష్, జగదీష్, చల్ల వెంకటేశం, యూత్ కాంగ్రెస్ ప్రతినిధి శ్రీరామ్ వెంకటేష్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలి-మున్నూరు కాపు రాష్ట్ర నాయకులు

**కామారెడ్డి,మే 07 , సూర్య మేజర్ న్యూస్ :**

జహీరాబాద్ నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాలి అనిల్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్నూరుకాపు రాష్ట్ర రాష్ట్ర మహాసభ నాయకులు కోరారు. మంగళవారం రోజున స్థానిక పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ గాలి అనిల్ కుమార్ బీసీల నాయకుడిగా కేసీఆర్ జహీరాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో దింపారు. దీనితో రాష్ట్రంలో పోటీ చేస్తున్నారు. వెనుకబడిన తరగతులకు చెందిన గాలి అనిల్ కుమార్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు ముందుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఆపదలో ఆదుకున్న వ్యక్తి గాలి అనిల్ కుమార్ అని ఈ సందర్భంగా కొనియాడారు .పేదలు పెళ్లి చేసుకుంటే వారికి పుస్తే మట్టెలు వితరణచేశారు. మరియు అనారోగ్యం పాలైతే ఆసుపత్రి చికిత్సల కొరకు ఆదుకున్నటువంటి వ్యక్తి అనిల్ కుమార్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు . మున్నూరు కాపు కుల బంధువులందరూ అనిల్ కుమార్ గెలుపునకు కృషి చేయాలనివారు



కోరారు. ఈ సందర్భంగా పలువురు మండల కాపు సంఘం నాయకులు పాల్గొని మాట్లాడారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ ,,అనిల్ కుమార్, శ్రీనివాస్ కుమార్, జితేందర్, సత్యనారాయణ, శ్రీనివాస్ ,శ్రీకాంత్, కామారెడ్డి మండల మున్నూరు కాపు అధ్యక్షులు సాయిలు, కోశాధికారి లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యదర్శి కట్లకుంట్ల రామచంద్రం పటేల్ తదితరులు పాల్గొన్నారు.